# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# వరంగల్ హనుమకొండ

ఆదివారం 5 నవంబర్ 2023 | SUNDAY, NOVEMBER 5, 2023

WARANGAL HANUMAKONDA

పేజీలు : 16 PAGES


## ఉపాధ్యాయులకు అండగా సీఎం కేసీఆర్



విద్యావంతుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్

- వారి హక్కుల రక్షణకు కృషి చేస్తా..
- ప్రైవేట్ విద్యాలయాలకు రాయితీలు అందేలా చూస్తా..
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్
- టీచర్ల సమస్యల పరిష్కారానికి కృషి
- ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్
- ఎన్జీవోస్ కాలనీలో విద్యావంతుల ఆత్మీయ సమ్మేళనం

6

# రైతుల పాలిట కాంగ్రెస్ కాళరాత్రులు



'హస్తం' హయాంలో అన్నదాతల మృత్యుఘోష

### రాత్రి విద్యుత్‌తో వందలాది మంది రైతుల మృత్యువాత
### ఇప్పటికీ అల్లాడుతున్న బాధిత కుటుంబాలు
### పెద్దదిక్కును కోల్పోయి రోడ్డునపడ్డ దారుణాలు

- ఉమ్మడి జిల్లాలో ఒక్క కరెంటు కాటుకు 142 మంది బలి
- పాముకాట్ల చావులకు లెక్కేలేదు..
- ఇప్పటి పరిస్థితి ఉంటే తమవాళ్లు బతికి ఉంటుండె అంటున్న కుటుంబీకులు
- వ్యవసాయ రంగ ప్రగతిని మార్చిన ఉచిత కరెంటు
- కరువును దూరం చేసిన విప్లవాత్మక మార్పు
- కాంగ్రెస్ పాలనలో రైతు'బలి'.. బీఆర్ఎస్ పాలనలో బాహుబలి

- మధ్య పేజీలో

'నా భర్త రాత్రింబవళ్లు ఎవుసం కోసం కష్టపడేటోడు.. 2011ల నీళ్లు తక్కువున్నయని వరి వేయక యాసంగి పంట కింద మక్క ఏసినం.. అప్పడు కరెంటు సక్కగ ఉండకపోవు. రోజూ నా భర్త రాత్రి పూట బాయి కాడికి పోయి మోటరు పెట్టేటోడు. మార్చి 17న కరెంటు షాక్‌తోని సచ్చిపోయిండు.. ఇప్పటిలెక్క ఉంటే బతికిఉండేటోడు.. అప్పటి కాంగ్రెస్ సర్కారే నా భర్తను పొట్టనబెట్టుకున్నది..' అని ఎల్కతుర్తికి చెందిన కంబాల తిరుమల కన్నీళ్లు పెట్టుకున్నది. కాంగ్రెస్ పాలనలో 'చీకటి రోజుల'ను గుర్తుచేసుకుంటూ బోరున ఏడ్చింది. నాడు వ్యవసాయానికి 4 నుంచి 6 గంటలు అది కూడా రాత్రిపూటే ఇవ్వడంతో చీకటిలో పొలాల కాడికి పోయి వందల సంఖ్యలో రైతులు కరెంటు, పాము కాటుకు బలయ్యారు. నాడు ఇంటి పెద్ద దిక్కులను కోల్పోయి రోడ్డున పడ్డ కుటుంబాలు ఇప్పటికీ తేరుకోలేదు. కాంగ్రెస్ హయాంలో ఉమ్మడి జిల్లా పరిధిలో పదేళ్ల కాలంలో 142మంది విద్యుదాఘాతంతో చనిపోగా, పాముకాట్లతో అనేకమంది మృత్యువాత పడ్డ విషాదం ఇప్పటికీ మాసిపోలేదు.

- హనుమకొండ సబర్బన్, నవంబర్ 4

## బీఆర్ఎస్‌లోకి రాకేశ్‌రెడ్డి



రాకేశ్‌రెడ్డికి గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మంత్రి కేటీఆర్

- గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి కేటీఆర్
- ఎమ్మెల్సీలు కడియం, పల్లా ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో చేరిక

16

## రెండో విడత నర్సంపేట నుంచి..



3

- 13 నుంచి ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పర్యటన
- తొమ్మిది చోట్ల ప్రజా ఆశీర్వాద సభలు


గీసుగొండ : కాంగ్రెస్ కార్యకర్తలకు గులాబీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చల్లా

## భారీ మెజార్టీతో గెలిపించాలి

- కాంగ్రెస్ నయవంచన పార్టీ.. దానికి ఓటేస్తే అంధకారమే
- పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు

16

## పెద్ది ప్రచారం షురూ..

- తొలిరోజు వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు
- అనంతరం నల్లబెల్లి మండలంలో ప్రచారం
- భగవంతుడి ఆశీస్సులతో మళ్లీ గెలుస్తా..
- నర్సంపేట ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

3


ద్వారకపేట శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి-స్వప్న దంపతులు


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ బండా ప్రకాశ్

## మళ్లీ కేసీఆరే ముఖ్యమంత్రి

- సంక్షేమ పథకాలకు ప్రజలు ఫిదా
- బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి
- ప్రతి ఇంటికి వెళ్లి మ్యానిఫెస్టోను వివరించాలి
- శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్
- ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓటర్లకు తెలుపాలి
- తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

11లో